# బీఆర్ఎస్‌దే విజయం..

- చేపట్టిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి..
- ఎన్నికల ప్రచారంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్..



వెంగళరావునగర్ డివిజన్‌లో ఎన్నికల రథంపై నుంచి ప్రచారం నిర్వహిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే మాగంటి

వెంగళరావునగర్, అక్టోబర్ 18: ప్రజాదరణ చూర గొన్న బీఆర్ఎస్ పార్టీనే మరోమారు విజయ దుందుభి మోగించనున్నదని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపినాథ్ అన్నా రు. బుధవారం వెంగళరావునగర్ డివిజన్‌లోని జవహర్ నగర్, వీడియోగల్లీ , తదితర ప్రాంతాల్లో ఆయన ఎన్ని కల ప్రచారం సాగింది. పాదయాత్రతో పాటు ఎన్నికల రథం పైకి ఎక్కి ప్రచారం కొనసాగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ నియోజకవ ర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులే తనను గెలిపిస్తాయన్నా రు. గతంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి తమ ప్రభు త్వ హయాంలో జరిగిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేసిం దన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఒంటరి మహిళ, వితంతు పింఛన్లు వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజ లకు తమ ప్రభుత్వం ఎంతో లబ్ధి చేకూరుస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో తెలం గాణ భవితకు సోపానమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్య రావు, నాయకులు రామకృష్ణ, చిన్న రమేశ్, వేణు, సత్య, శ్యామ్‌రావు, డాక్టర్ అష్ఫాల్, బంటి యాదవ్, పవన్ ముదిరాజ్, బాలరాజు పాల్గొన్నారు.



వికాస్‌పురి కాలనీవాసుల సమావేశంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్



సిద్ధార్థనగర్ కాలనీవాసులతో ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

## మాగంటికే మా మద్దతు..

### సిద్ధార్థ నగర్, వికాస్‌పురి కాలనీ వాసుల ప్రకటన..

వెంగళరావునగర్, అక్టోబర్ 18 : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌కే తమ సంపూర్ణ మద్దతు అని వెంగళరావునగర్ డివిజన్ సిద్ధార్థ నగర్, వికాస్‌పురి కాలనీ వా సులు ప్రకటించారు. బుధవారం ఆ కాలనీల కమ్యూనిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ కాలనీ వాసులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయక త్వంలో ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ నియోజకవర్గంలో ఎనలేని అభివృద్ధి పనులు చేశా రని అన్నారు. పెద్ద దిక్కులా ఎమ్మెల్యే మాగంటి నిలబడి సేవలు అందించారని కొని యాడారు. కష్టపడి పనిచేసే మాగంటి పక్షానే తాము ఉంటామని కాలనీవాసులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్య రావు, కాలనీ వాసులు సత్యనా రాయణ, సురేంద్రబాబు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, అమరనేని లెనిన్, నాయ కులు రామకృష్ణ, చిన్న రమేశ్, వేణు, సత్య, శ్యామ్‌రావు, పవన్ ముదిరాజ్ పాల్గొన్నారు.



బోరబండలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన పూజలో ఎమ్మెల్యే గోపినాథ్, పార్టీ నాయకులు

## ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం : మాగంటి

ఎర్రగడ్డ, అక్టోబర్ 18: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ బుధవారం బోరబండ లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. దేవీ శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపి నాథ్ మాట్లాడుతూ ..ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయాన్ని సాధిస్తుందని.. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం తథ్యమన్నారు. అంతకు ముందు ఆలయ కమిటీ ప్రతినిధులు, ఆర్య వైశ్య సంఘం నాయకులు మాగంటి గోపినాథ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు శివకుమార్ గుప్త, విఠల్, సరాబు శ్రీనివాస్, ఎం.లక్ష్మీరాయణ, సత్యవర్ధన్, ఇ.లక్ష్మీ నారాయణ, దాసాంజనేయులు, శంకరయ్య, కృష్ణమూర్తి, కృష్ణమోహన్, విజయకుమార్, కో ఆర్డినేటర్ విజయసింహ, ఇన్‌చార్జి సిరాజ్, జైభీమ్ యాదగిరి, యాదయ్య పాల్గొన్నారు.

## మహిళలు క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### తెలంగాణ వైద్యారోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ (అడ్మిన్) కాకుమాను శశిశ్రీ

జూబ్లీహిల్స్,అక్టోబర్18: మహిళలు క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలం గాణ వైద్యారోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ (అడ్మిన్) కాకుమాను శశిశ్రీ పేర్కొన్నారు. బుధ వారం జూబ్లీహిల్స్‌లోని రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సికింద్రాబాద్ డివిజన్, జూబ్లీహిల్స్ టీ-హోప్ కమ్యూనిటీ సెంటర్ సౌజన్యంతో సికిం ద్రాబాద్ రెనోవా క్యాన్సర్ సెంటర్ సహకారంతో మహిళలకు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎస్‌వీ సేవా సంస్థ వ్యవ స్థాపక అధ్యక్షురాలు, జేడీ కాకుమాను శశిశ్రీ మాట్లాడుతూ.. మహిళలను తరచూ వేధించే పాప్ సెర్స్, బ్రెస్ట్ క్యాన్సర్‌లను ముందుగానే గుర్తించేందుకు పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఒక్కో మహిళకు చేపట్టే పరీక్షలకు సుమారు రూ.12 వేలకు పైగా ఖర్చవుతుందని.. కాగా ఉచితంగా ఆయా స్క్రీనింగ్ టెస్టులతో పాటు వైద్య సేవలు, మందులు అందిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 30 నుంచి 75 ఏండ్ల మధ్య వయసున్న 65 మంది మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించ డంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎస్ఎస్‌వీ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సికింద్రాబాద్ డివిజన్ కన్వీనర్ అయూబ్ ఖాన్, రెనోవా క్యాన్సర్ సెంటర్ ప్రతినిధులు ప్రదీప్ కుమార్, టి.గణేశ్, సుధాకర్ రావు, రాజ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అమీన్, రమేశ్, అజయ్, టీ హోప్ కో ఆర్డినేటర్ యామి ని, ప్రతినిధులు సుజాత, ఎం.లక్ష్మి, రోజా, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరానికి హాజరైన మహిళలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



## అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో అమ్మవారి మండపాల వద్ద నిత్యం ప్రత్యేక కార్య క్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం పలు చోట్ల పూజలతోపాటు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. బోరబండ స్వరాజ్‌నగర్‌లోని హరిహర క్షేత్ర దేవస్థానం ప్రాంగణంలో అన్న పూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దేవ స్థాన కమిటీ అధ్యక్షుడు కల్వల సత్యనారాయణరావు, కమిటీ సభ్యు లు ఏర్పాట్లను పర్యవేక్షించారు. *- ఎర్రగడ్డ, అక్టోబర్ 18*

## పింఛన్‌తో మనోధైర్యం..



తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ నాలాంటి వృద్ధులకు మనోధైర్యాన్ని ఇ చ్చింది. చిన్నచిన్న అవసరాలకు కుటుంబ సభ్యులపై ఆధారపడకుండా చేసింది. ఒకప్పుడు వచ్చే రూ.200 పింఛన్ ఎం దుకూ సరిపోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఏకంగా రూ.2,016 పింఛన్ ఇ స్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే ఐదేండ్లలో దశల వారీగా రూ.5,016 పింఛన్ ఇస్తామని చెబుతున్నారు. పింఛన్‌తో ఆత్మగౌరవంతో పాటు ఆనందంగా బతుకుతున్నాం. *- అయ్యన్న నర్సమ్మ, బోరబండ*



తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ సంబురాలతో వీధు లన్నీ కోలాహలంగా మారాయి. ఇందులో భాగంగా బుధవారం ఆర్యేనగర్ మండపం వద్ద , బోరబండలో ఉత్సాహంగా మహిళ లు బతుకమ్మ ఆడిపాడారు. *- ఎర్రగడ్డ, అక్టోబర్ 18*

## తనిఖీలు ముమ్మరం..



ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పోలీసులు అక్రమ నగదు లావాదేవీలకు చెక్ పెట్టేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటు న్నారు. ఇందులో భాగంగా బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలోని కళ్యాణ్‌నగర్ కూడలిలో పోలీ సులు తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు, ఆటోలు, వ్యాన్లు, ఇతర లగేజీ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. *- జూబ్లీహిల్స్, అక్టోబర్ 18*